క్లుప్తంగా

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న అఖిల్

కదిరి టౌన్: జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, ఎన్నికల్లో మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కుమారుడు బీఎస్ అఖిల్ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాఘవేంద్ర, మహబూబ్ బేగ్, ఇబ్రహీం, అహమ్మద్, షకీల్, అంజాద్, అల్తాఫ్, బాబా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ అప్పగింత



మతిస్థిమితం లేని తల్లిని తీసుకెళ్తున్న కుమారులు

సాక్షి ఎఫెక్ట్..

చెన్నేకొత్తపల్లి: 'మతిస్థిమితం లేని మహిళ సంచారం' శీర్షికతో గురువారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. చెన్నేకొత్తపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఐదు రోజులుగా ఓ మతిస్థిమితం లేని మహిళ ఉంటోంది. ఈ విషయాన్ని స్థానికులు సాక్షి దృష్టికి తీసుకురావడంతో వార్త ప్రచురితమైంది. అనంతపురంలోని ఎర్రనేల కొట్టాలలో ఉన్న సదరు మహిళ కుమారులు హుసేన్‌బాషా, అరీఫ్ వెంటనే స్పందించారు. గురువారం చెన్నేకొత్తపల్లికి చేరుకున్నారు. మతిస్థిమితం లేని మహిళ తమ తల్లి అని ధ్రువీకరించారు. కొన్ని నెలలుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతోందన్నారు. అనంతపురం, కర్నూలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా నయం కాలేదన్నారు. తాము ఇంట్లో లేని సమయంలో బయటికి వెళ్లిపోయిందని తెలిపారు. అనంతరం వారు తల్లిని అనంతపురం తీసుకెళ్లారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఎన్నికల్లో ఆదరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం ఎస్.బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా పేల్చి ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు, జగనన్న పాలనను ప్రతి ఒక్కరూ గమనించి అభివృద్ధి సంక్షేమం అందించే నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ ప్రసన్నవేణుగోపాల్, ఎంపీటీసీ ఓబులమ్మ, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఓబులేశ్వరయ్య, నారాయణప్ప, రమేష్, శంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఈ. ఓబిలేసు, చెన్నారెడ్డి, వెంకటరామయ్య, రవీంద్ర, గంగాధర్, గంగిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, రాజు, చిన్న నారాయణరెడ్డి, నారాయణస్వామి, శ్రీరాములు, క్రిష్ణమనాయుడు, కొండారెడ్డి, హరీష్, చంద్రాయుడు, ఎం. పుల్లన్న, వి. వెంగముని, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



పోమేనాయక్‌తండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



మక్బూల్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

తనకల్లు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. గేమేనాయక్‌తండా పంచాయతీలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఎస్ మక్బూల్ అహ్మద్‌కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు జగనన్నను తమ గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. గతంలో 600 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తరువాత మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారీతో గెలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులనాయుడు, దుశ్శాని నీలకంఠారెడ్డి, భక్తవత్సలరెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సంజీవ్‌రెడ్డి దేశాయి, కొండా మల్లికార్జున, నాగభూషణరెడ్డి, బాబా, సిద్దారెడ్డి, జనార్దన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నరేంద్ర, సూరి, రెడ్డిపీరా, ముస్తఫా, రామమోహన్‌రెడ్డి, దొరస్వామి, తబ్రేజ్, భాస్కర్‌రెడ్డి, వినోద్‌కుమార్, సమరసింహారెడ్డి, ఆదిశేషారెడ్డి, షామీర్, మాధవరెడ్డి, శంకర్‌రెడ్డి, అమాన్, మోహన్‌రెడ్డి మబ్బు, గోపాల్‌నాయక్, జయరాంనాయక్, పీరేనాయక్, రాయుడు, తలారి చంద్రశేఖర్, బాలాజీనాయక్, సురేష్‌నాయక్, కుమార్‌నాయక్, కృష్ణానాయక్, రవీంద్రానాయక్, రవి నాయక్, మధునాయక్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి కుట్రలను తిప్పికొట్టండి

కదిరి టౌన్: రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఏమాత్రం లేని కూటమి నేతల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని నాలుగో వార్డులో కౌన్సిలర్ లింగాల కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా మక్బూల్‌కు వార్డు ప్రజలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు వస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల వెంకటరమణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, యువ నాయకుడు ప్రణీత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు జిలాన్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వేమల ఫయాజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

కదిరి అర్బన్: నల్లగుట్టతండాకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు సర్పంచ్ లక్ష్మీనాయక్ ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గోబ్రేజీనాయక్, నాగరాజునాయక్, నారాయణస్వామి, రామాంజినాయక్, రమణానాయక్, క్రిష్టానాయక్, ప్రసాద్, సుధాకర, మహేష్, బాలాజీనాయక్, ప్రసాద్, బాలేనాయక్, శంకర్‌నాయక్, లక్ష్మీనాయక్, మోహన్‌నాయక్, బాలూనాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కదిరి మండల నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 25వ సచివాలయం పరిధిలోని 33, 34 వార్డులకు చెందిన 18 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. వలంటీర్లు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న సైనికులుగా పనిచేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

తలుపుల : మండల కేంద్రం తలుపుల సచివాలయాలు 1,2, 3 పరిధిలోని 35 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఉప సర్పంచ్ డీకేబాబు, కన్వీనర్ పయాజ్ అహమ్మద్‌తో కలిసి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ మహబూబ్ ఖాన్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ జగనన్నను మరోసారి సీఎం చేసుకుంటామన్నారు.

గాండ్లపెంట: గాజులవారిపల్లి పెద్ద తండాకు చెందిన వలంటీర్లు రవీంద్రానాయక్, వెంకటేష్‌నాయక్, ఎస్.నీలావతి, ఎస్.లక్ష్మీదుర్గ గురువారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయ కార్యదర్శికి అందించారు. వలంటీర్లతో పాటు స్థానిక నాయకులు ఆంజినేయులునాయక్, గోపాల్‌నాయక్, ఖాజా, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: తనకల్లు-1 గ్రామ సచివాలయంలో వలంటీర్లుగా పని చేస్తున్న మాధవి, అనిత,ఆయేషా, తనకల్లు-3 వలంటీర్లు స్వప్న, అమృత, సాధిక్, సయ్యద్ బాషా, రాధమ్మ, నరసింహారెడ్డి, అహ్మద్, కోటపల్లి సచివాలయంలో పనిచేస్తున్న మరో ఏడుగురు గురువారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఆయా కార్యదర్శులకు అందజేశారు.

పేదలే మాకు స్టార్ క్యాంపెయినర్లు



9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 205 కుటుంబాలు



34వ వార్డు నుంచి వార్డు ఇన్‌చార్జ్ బాలం గోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 214 కుటుంబాలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 9, 34వ వార్డుల నుంచి 419 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం: జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి పేదల సంపూర్ణ మద్దతు ఉందని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి వారే స్టార్ క్యాంపెయినర్లుగా నిలిచి అఖండ విజయాన్ని అందిస్తారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ ఆధ్వర్యంలో 205 కుటుంబాలు, 34వ వార్డు ఇన్‌చార్జ్ బాలం గోపాల్, కౌన్సిలర్ బాలం ఓబుళమ్మ ఆధ్వర్యంలో 214 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న విద్యా వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. నాడు- నేడు ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేసి, జగనన్న విద్యా వసతి దీవెనల ద్వారా ఉన్నత చదువులను పేదలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా దేశంలో రాష్ట్రం విద్యారంగంలో కేరళను దాటి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రతి 30 వేల జనాభాకు ఒక అర్బన్‌హెల్త్ సెంటర్‌ను, పల్లెల్లో విలేజ్ క్లీనిక్‌లను తెచ్చి పేదవారికి ఉచితంగా వైద్యం అందించడం జరిగుతోందన్నారు. నేతన్ననేస్తం పథకం ద్వారా మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికుల కుటుంబానికి యేడాదికి రూ.24 వేల చొప్పున 5ఏళ్లలో ఒక్కో కుటుంబానికి రూ.1.20లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.

కరోనా వైరస్ కంటే చంద్రబాబు ప్రమాదకారి

జగనన్నపైకి హత్యాయత్నం చేయించేంతగా కార్యకర్తలను రెచ్చగొడుతున్న చంద్రబాబు కరోనా కంటే డేంజర్‌గా మారారని ఎమ్మెల్యే విమర్శించారు. పేదలకు పింఛన్‌లు ఇంటివద్దకు వచ్చి ఇస్తే ఓర్వలేక అడ్డుకున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అఖండ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, అత్తార్ జిలాన్‌బాష, చింతా యల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు ఉడుముల రాము, బడన్నపల్లి కేశవరెడ్డి, చిన్నూరు రమేష్, జెన్నే సూరి, సుభాన్, తొండమాల రవి, ఈడిగ వెంకటరమణ, వేముల అమర్‌నాథ్‌రెడ్డి, జెన్నే వెంకటేశ్, గొట్లూరు రాజ, గొట్లూరు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి

ముదిగుబ్బ: ఎస్.బ్రాహ్మణపల్లిలో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో బీజేపీ నుంచి పలు కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్, యల్లప్పతో పాటు పలు కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ హబ్‌గా బెస్ట్ యూనివర్సిటీ

పుట్టపర్తి అర్బన్: ఇన్నోవేషన్ హబ్‌గా మారడానికి బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి అన్ని అర్హతలు ఉన్నాయని నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. గోరంట్ల సమీపంలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో గురువారం ఇన్నోవేషన్ ఫెస్టివల్- 2024 ను ఘనంగా నిర్వహించారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ ఈడీ బినీషా మాట్లాడుతూ వ్యర్థ పదార్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. నేషనల్ ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ అరవింద రనడే, శాస్త్రవేత్తలు వివేక్‌కుమార్, రవికుమార్, బెస్ట్ యూనివర్సిటీ డైరెక్టర్ భరత్ లాల్ మీనా, చాన్సలర్ డాక్టర్ రూపా వాసుదేవన్, వైస్ చాన్సలర్ డాక్టర్ బిగిలి, డాక్టర్ నాగజ్యోతి పాల్గొన్నారు.

ఆర్డీటీకి రూ.50 వేల విరాళం

కదిరి అర్బన్: పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత జేసీబీ ప్రభాకర్‌రెడ్డి గురువారం ఆర్డీటీ చేపట్టిన ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమానికి రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని అనంతపురం ఆర్డీటీ కేంద్రం ప్రతినిధులకు డీడీ రూపంలో అందించారు. దీంతో పాటు ప్రతి నెలా అనాథ పిల్లల పోషణ నిమిత్తం రూ.1000 నగదు అందజేయనున్నట్లు ప్రకటించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నల్లచెరువు: గాజేఖాన్‌పల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త జయప్ప(49) గత వారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మొండెం రవికుమార్‌రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ రమణారెడ్డి నాయకులు మధు, ఆంజనేయులు, దాదు ఉన్నారు.

శ్రీధరన్నను గెలిపించుకుందాం

కొత్తచెరువు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పుట్టపర్తి ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బావమరిది రాఘవరెడ్డి ప్రజలను కోరారు. గురువారం ఇరగలపల్లి, వంగంపల్లి, నాగిరెడ్డిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిశీలకులు ఆవుటాల రమణారెడ్డి,పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ గంగరత్న శ్రీనివాసులు, ఎంపిటీసీ సాంబశివారెడ్డి, నాయకులు దాల్‌మిల్ సూరి, లోచర్ల అశోక్‌రెడ్డి, పాదయాత్ర శంకర్, గంగప్ప, డీలర్ రమేష్, సుధాకర, చింతలప్ప, నారాయణస్వామి, వెంకటేష్, గణేష్, ఈశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకటరాముడు, రామ్మోహన్, రాయుడు, నరేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'గడప గడపకూ' వైఎస్సార్‌సీపీ ప్రచారం

గాండ్లపెంట: పాయకట్టు, పాయకట్టు పోతలవాండ్లపల్లి, పచ్చారుమేకలతండా, రెక్కమాను, కురుమామిడి గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు 'గడప గడపకూ' ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గంగాద్రి, వెంకటసుబ్బయ్య, గోపాల్, ఖాజా, గోపాల్‌నాయక్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల నరసింహగౌడ్, జిల్లా మైనార్టీ కార్యదర్శి బహువుద్దీన్, ట్రేడ్ యూనియన్ నాయకులు కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రానాయక్, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, మాజీ సర్పంచ్‌లు హుస్సేన్‌పీరా, గంగాధర, మాజీ జెడ్పీకోఆప్షన్ సభ్యుడు అబ్దుల్‌రాఫ్, మాజీ కన్వీనర్ దామోదర్‌రెడి పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి జగనన్నను గెలిపించుకుందాం



ప్రచారం చేస్తున్న దిల్షాద్ పర్వీన్

కదిరిటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో మహిళా పక్షపాతి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ కోరారు. పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో జగనన్న నామినేటెడ్ పదవుల్లో వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగాదేవి, మాజీ చైర్మన్ ఫర్హానా ఫయాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపిస్తేనే అభివృద్ధి



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



కనగానపల్లిలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

- సీఎం జగన్ బీసీలకు అండగా నిలిచారు
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- కనగానపల్లిలో కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కనగానపల్లి: బీసీ వర్గాలకు అండగా నిలిచింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. కనగానపల్లిలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు వీధుల్లో ర్యాలీ చేస్తూ.. పార్టీ జెండాలు, పాటలతో కదం తొక్కారు. అనంతరం స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో టీడీపీ బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటే.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత వారికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేశారన్నారు. ఇక రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబం బీసీ, ఎస్సీలను అడ్డం పెట్టుకుని 25 ఏళ్ల పాటు స్వార్థపూరిత రాజకీయాలు చేశారన్నారు. బీసీలను రాజకీయంగా ఎదగనీయలేదని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 70 శాతం మందిని బీసీ, ఎస్సీలనే ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు చేశామన్నారు. ఎన్నికల సమయం వచ్చేసరికి పరిటాల సునీత బీసీ గర్జన పేరుతో మళ్లీ మోసం చేయాలని చూస్తోందన్నారు. ప్రజలు పరిటాల సునీతకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు.

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి

ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తేనే రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నారు. పరిటాల హయాంలో ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని తెలిపారు. ఒక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు సీఎం జగన్ అండతో పేరూరు డ్యాంకు నీరు తీసుకొచ్చామన్నారు. నియోజక వర్గంలో 25 వేల మంది పేద మహిళలకు ఇళ్ల పట్టాలు ఇప్పించినట్లు గుర్తు చేశారు. 45 వేల మందికి పింఛన్లు, 2 వేల మంది రైతులకు ఉచితంగా బోర్లు వేయించామన్నారు. ఇటువంటి అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవటంతో పాటు జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందామన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 50 కుటుంబాలు

కనగానపల్లి ఎన్నికల బహిరంగ సభ అనంతరం టీడీపీకి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మండల కేంద్రం కనగానపల్లి నుంచి 10, తల్లిమడుగుల నుంచి 15, తగరకుంట, కొండపల్లి నుంచి 10 చొప్పున, చంద్రశ్చర్ల నుంచి 5 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్‌పర్సన్ మంజుల, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకురాలు గంగుల భానుమతి, కమలనాభరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, పార్టీ నాయకులు పార్వతమ్మ, సుధీర్ రెడ్డి, నరసింహాగౌడ్, అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, భాస్కర్‌గౌడ్, తిరుమలయ్య, అంకె అశోక్, ఆలమూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి



ఇనగలూరులో ఓటు అభ్యర్థిస్తున్న దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



బుచ్చయ్యగారిపల్లిలో శ్రీధర్‌రెడ్డి రోడ్ షోకు హాజరైన జనం

ఓడీచెరువు: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాలాంటే జగనన్న మరోసారి సీఎంగా రావాలని వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. ఇనగలూరు పంచాయతీలోని ఇనగలూరు, రామిరెడ్డిపల్లి, శెట్టివారిపల్లి, బోడెద్దులవారిపల్లి గ్రామాల్లో దుద్దుకుంట ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా దుద్దుకుంట మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వర్షాలు సమృద్ధిగా కురిశాయన్నారు. అయితే ఈ ఏడాది దుష్ట కూటమి బయట తిరగడం మొదలుపెట్టడంతో వరుణ దేవుడు పారిపోయాడన్నారు. మళ్లీ ఈ కూటమి అధికారంలోకి వస్తే వర్షాలు అస్సలు పడవని హెచ్చరించారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి , మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచు జగన్‌మోహన్‌చౌదరి, ఎస్సీ సెల్ రామాంజి, మైనార్టీ సెల్ నేత బాబాజాన్, సర్పంచు బాబాఫక్రుద్దీన్, సీనియర్ నేతలు సుధాకర్, మహేష్, భాస్కర్‌రెడ్డి, డీలర్ క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా జనం జగన్‌వైపే

పుట్టపర్తి: ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా జనం సీఎం వైఎస్ జగన్‌వైపే ఉన్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లిలో భారీ రోడ్‌షో నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చారు. జెడ్పీటీసీ శ్రీలతారెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్దన్‌రెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, బట్టల కేశప్ప, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, నాయకులు రవీంద్రాఎడ్డి, ఎల్ఐసీ చంద్ర, లాయర్ నాగమల్లిరెడ్డి, సర్పంచ్ భర్త రవి, కేశవరెడ్డి, చంద్రశేఖర్, లోసారి వెంకట్రాముడు, పోతిరెడ్డి, నల్లపరెడ్డి, వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, ఓబిరెడ్డి,వడ్డి ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.